

సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

3

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త
J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -39 గురువారం 10 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# మోడీని తప్పిస్తేనే దేశానికి మోక్షం..!



## అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

**మోడీతో దేశానికి తీవ్ర నష్టం**

**రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం**

**తెలంగాణ విముక్తికి పటేల్ కారణం**

**తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు**



**అహ్మదాబాద్,,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):** :ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతాది 2లో...

# హైదరాబాద్, అమరావతి మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

- తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్
- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం



కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

**ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం**

**మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ**




# కెసిఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు**

**ఒక్క హామీ లమలు చేయలేక చతికిల పడ్డారు**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



**సంగారెడ్డి,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):** కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. మిగతా2లో...



# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

- వరుసగా రెండోసారి వడ్డీ రేట్లు సవరించిన ఆర్‌బీఐ
- రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు
- 6.25 నుంచి 6 శాతానికి దిగొచ్చిన రెపో రేటు
- హెూమ్, వెహికల్, పర్సనల్ రుణాలపై తగ్గనున్న వడ్డీరేట్లు

ముంబై,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):
విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. మిగతాది 2లో...

# ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి

**ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం**

**- ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్**




న్యూఢిల్లీ,,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):
అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ..!

**సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు**

**సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ**

**పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ**



హైదరాబాద్,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):
:పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. మిగతా2లో...

# నల్లాలకు మోటార్లు బిగిస్తే జరిమానా, కనెక్షన్ కట్

హైదరాబాద్ జలమండలి కీలక నిర్ణయం...

**మోటార్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించిన జలమండలి ఎండీ**

**ఏప్రిల్ 15వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు సూచన**

**'మోటార్ ఫ్రీ ట్యాప్ వాటర్' పేరుతో ప్రత్యేక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలన్న ఎండీ**



జర్నలిస్ట్ వార్త



# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

(మొదటి పేజీ తరువాయి)

ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# కెసిఆర్‌ది సాగుభాష ..రేవంత్‌ది చావు భాష

(మొదటి పేజీ తరువాయి)

పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు- పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డీజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోదీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.

# ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి

ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు-గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్-చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడాల్సిందే.

# మోడీని తప్పిస్తేనే దేశానికి మోక్షం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ గాంధీ సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

**మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స - మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు**



అమరావతి,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫోటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫోటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.?

# నల్లాలకు మోటార్లు బిగిస్తే జరిమానా, కనెక్షన్ కట్

## హైదరాబాద్ జలమండలి కీలక నిర్ణయం...

హైదరాబాద్,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త): భాగ్యనగరం జలమండలి కీలక నిర్ణయం తీసుకుంది. తాగునీటి సరఫరా నల్లాలకు మోటార్లు బిగిస్తే రూ. 5 వేలు జరిమానా విధిస్తామని, మోటార్‌ను సీజ్ చేయడంతో పాటు నల్లా నీటి కనెక్షన్‌ను కూడా రద్దు చేస్తామని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి హెచ్చరించారు.హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. 'మోటార్ ఫ్రీ ట్యాప్ వాటర్' పేరుతో ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని ఆదేశించారు. వేసవి కాలం రావడంతో నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు జలమండలి ఈ నిర్ణయం తీసుకుంది.

# భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

## ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం

## మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త): భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

## వాతావరణ విభాగం ప్రకటన

హైదరాబాద్,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త): భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య - వర్ధన్నపేట ఎంఈఓ మామిండ్ల శ్రీధర్**








**వర్ధన్నపేట/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు శ్రద్ధ చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వర్ధన్నపేట ఎంఈఓ మామిడ్ల శ్రీధర్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అనువల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఆనందించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూలా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రత్యేక విద్యా కమిషన్ను వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులకు ఏఐ టెక్నాలజీతో ఉచితంగా కంప్యూటర్ విద్య అందించేందుకు 50 పైన విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఐదు కంప్యూటర్లను కేటాయించి కంప్యూటర్ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. విద్యతోపాటు ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వసతి, రెండు జతల యూనిఫామ్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజకుమారి, అనిత, మహమ్మద్ రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి గురుకుల విద్యార్థులకు సెయిలంగ్ శిక్షణ

**సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి**



హైదరాబాద్,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త): విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆద్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు- వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ-ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్ట్స్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

-----

# మాజీ గవర్నర్ తమిళసైకి పితృ వియోగం

**సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

-------

# ప్రజా నాయకుడిని ఇంతలా అవమానిస్తారా?

**- అవమానించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు - కారకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**




**వర్ధన్నపేట/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త):**
ఒక దళిత నాయకుడిని ఇంతలా అవమానించడం ఎక్కడ చూడలేదని మహనీయుల ఉత్సవ కమిటీ వరంగల్ జిల్లా చైర్మన్ బిరు మహేందర్ మాదిగ అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన సమావేశమైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వరంగల్ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6 తేదీన శ్రీరామ నవమి రోజున వర్ధన్నపేట స్థానికులు, మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత బిజెపి పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి కొండేటి శ్రీధర్ ప్రజా నాయకున్ని గుడి వద్దనే అందరి సమక్షంలో ఘోరంగా అవమానించడం ఏ రకంగానూ క్షమించరాని చర్య అన్నారు. కొండేటి శ్రీధర్ అవమానానికి కారకులైన నిర్వాహకులపై తక్షణమే ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత ఎస్సిసెల్ రాష్ట్ర అధ్యక్షునికే ఇంతలా ఘోరమైన అవమానం జరిగితేనే దిక్కులేదు, దళిత హిందువుల పరిస్థితి ఏంటో తనకు అర్థం కావడం లేదని వాపోయారు.

**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నియమాకం**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ సభ్యుల నియామకం చేశారు. అన్ని కుల సంఘాలను కలుపుకొని కమిటీని తీర్మానించుకోవడం జరిగిందన్నారు.(చైర్మన్) మరిపట్ల అంజయ్య మాదిగ,(వైస్ చైర్మన్లు) తుమ్మల కుమార్, ఎర్ర సంతోష్ మాదిగ, జనగాం చంద్రమౌళి, ముత్యాల మల్లేష్ మాదిగ,తూల అనిల్, చెన్న రాజ, బిర్రు బిక్షపతి మాదిగ, తుమ్మల పెద్ద కుమార్ డీఎస్ఎస్ చాడ కరుణాకర్ మాదిగ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోగోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు, అయిత ఏకాంతం, మునిగల రాములు,తుమ్మల కుమార్ మాదిగ, సినపెల్లి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధిముత్యాల నులేందర్, చింత రాజు, చింత మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

**తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు**



హైదరాబాద్,ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):
సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

# కెసిఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం

**ఎదురుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య**



జనగామ,పేప్రిల్9(జర్నలిస్ట్ వార్త):
స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ వేదికపై ఈ స్థాయి వ్యక్తిగత వ్యాఖ్యలు కావడం హాట్ టాపిక్‌గా మారింది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ, చనిపోయిన పాము కొన తోకకు ప్రాణం ఉన్నట్టు కడియం రాజకీయం ఉండేది అంటూ ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరికి రాజకీయ జన్మ ఇవ్వడంలో ముందుగా కేసీఆర్ పాత్ర ఉందని, రెండోసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభించిందని రాజయ్య పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాత్రను ప్రస్తావిస్తూ, వేడినీళ్లకు చన్నీళ్ల లాగా రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధి విషయాల్లో ఆయన పాత్ర గణనీయమైందని అన్నారు. కేసీఆర్ మాటల్లో ఎప్పుడూ కడియం పేరు రాలేదని, అయినప్పటికీ ఆయన తన స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లో సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కడియం శ్రీహరి పాలన గురించి మాట్లాడుతూ, ఇప్పుడిది ప్రజాస్వామ్యం కాదు, అక్రమ అరెస్టులతో ఒక వర్గానికి అనుకూలంగా పాలన సాగుతోంది. ప్రజల స్వేచ్ఛలు హరించబడుతున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా... రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు. దేవనూరు పరిసర ప్రాంతాల్లో బినామీ పేర్లతో భూములు ఉన్నాయా? కుటుంబంతో కలిసి పాలేరు ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నావా?‘ అంటూ ప్రశ్నలు సంధించారు. మొత్తం 23 మంది రైతులకు చెందిన 43 ఎకరాల 38 గుంటల భూమిని బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ, ఇది వాస్తవం కాదా? అంటూ రాజయ్య నిలదీశారు. నీవు పతనమవుతున్న వ్యక్తివి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# సర్కార్ బడులపై ఇంత నిర్లక్ష్యమా?

**- ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది**

**- సుమారు 4 నెలల సమయం కావస్తుంది**

**- సంబంధిత అధికారులు పట్టింపు చేయడం లేదు**



**వర్ధన్నపేట/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో దాదాపు 4 నెలలుగా ప్రహరీ గోడ కూలిపోయి దర్శనమిస్తోంది. సర్కార్ బడులపై ఇంత నిర్లక్ష్యమా? అనిపించేలా సంబంధిత అధికారుల పనితీరు వ్యక్తమౌతుంది. సాధారణ వ్యాపారస్తులకు చెందిన ప్రహారిపై చిన్న మరకపడితేనే అరిచి గోల పెడతారు. అలాంటప్పుడు ప్రభుత్వ బడి అంటే ఎంతోమంది మహోన్నతులకు విద్యను నేర్పి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారెంటని గ్రామస్తులు బహిరంగంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన అధికారులు అలసత్వం ప్రదర్శించడం, 4 నెలలు గడుస్తున్న కూలిపోయిన పాఠశాల ప్రహరీ గోడను పట్టించుకున్న నాధుడే లేకపోయాడు. పాఠశాల ప్రహారిపై అటు నిర్వాహకులు, ఇటు గ్రామపంచాయతీ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు రక్షించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. కట్ర్యాల గ్రామ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న ఎమ్మార్వో విజయసాగర్ ప్రమాదానికి గురై కూలిపోయిన గోడను నిర్మించాలి, కారకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. జాతీయ రహదారి నుండి ఊళ్లోకి వచ్చే పాఠశాల ప్రహరీ ఆనుకుని ఉన్న దారి ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. జాతీయ రహదారికి దిగువన ఉన్న రోడ్డు రహదారికి మధ్య బాట సరిగా లేకపోవడంతో పలువురు ప్రమాదానికి గురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణం చేయడంతో పాటు ఊళ్లోకి వచ్చే దారి ప్రయాణికులకు సౌకర్యంగా మార్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా

## -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు









**భూపాలపల్లి/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):**నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోటాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా లో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26 వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళా కు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్థులు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

## -నంబూరి రామలింగేశ్వర రావు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్







**కల్లూరు/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):** ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని నంబూరి రామలింగేశ్వర రావు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ అన్నారు. బుధవారం సందర్భగా నంబూరి మాట్లాడుతూ

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వరి ధాన్యం ఆరబెట్టుకోవడానికి అనువైన కల్లాలు లేక రైతు పొలాల్లోనే ధాన్యపు రాశులుగా పోసుకొని పట్టాలు కప్పుకొని అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని రక్షించుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నాడు. పేరువంచ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి పరిశీలించి కొర్లగూడెం మార్కెట్ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డితో మరియు మార్కెట్ సీఈవో వెంకటరెడ్డి తో మాట్లాడటం జరిగిందని తగినన్ని గోనే సంచులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే గోనే సంచులు ఏర్పాటు చేయాలని కీసర వెంకటేశ్వర రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది.పోయిన సంవత్సరం కంటే ఇప్పుడు వరి ఎక్కువగా దిగుబడి అయ్యింది. కల్లూరు మండలం లోనే దాదాపు 7 లక్షల క్వింటాల వరకు ధాన్యం పొలాల్లో రాశులుగా పోసి ఉంది. ఇప్పటివరకు ప్రభుత్వం కాంట వేయకుండా రైతులను ఆందోళనకు గురిచేస్తుంది.కొన్నిచోట్ల కంటా వేసిన గాని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయడం లేదు.ముఖ్యంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో మిల్లర్లు మొత్తం రింగ్ అయ్యి రేపు తీసుకుంటాం ఎల్లుండి తీసుకుంటామని చెప్పేసి రోజులు వెళ్ళదీస్తున్నారు అన్నారు. నిన్న కురిసిన అకాల వర్షాల వల్ల చాలా చోట్ల వరి ధాన్యం తడిచిపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలిగిందిఅని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాలు ఏర్పాటు చేయాలన్నారు.వెంటనే మిల్లర్లతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు చేపట్టాలి. అకాల వర్షాల వల్ల తడిచిన ఆఖరి గింజ కూడా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం బాట రైతన్నకు అండ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్, వెంకటరెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆనంగి నరసింహారావు, మండల యువ మోర్చాఅధ్యక్షుడు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుడిగాలి పర్యటన

### - ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో ఆకస్మిక తనిఖీ - హాస్పిటల్స్ నిర్మాణాలు వైద్య సేవల కోసమే

### - ప్రజలు వైద్యులు అందించే సేవలు సద్వినియోగం చేసుకోవాలి - వరంగల్ డిఎంహెచ్ఓ బి. సాంబశివరావు





**వరంగల్/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు సుడిగాలి పర్యటన కొనసాగిస్తున్నారు. బుధవారం సంగెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాన్ని తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్లోనే డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలు ప్రోత్సహించాలని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి, తగు చికిత్సలు అందించాలని అన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.

ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే నిర్మించారని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవలు, సిబ్బంది విధుల గురించి తగు సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురైనా వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని సూచించారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు కార్నర్ పెట్టాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాని సద్వినియోగం చేసుకోవాలి



**తల్లాడ/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం- బసవపురం , కుర్ణవెల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరకి రైతులందరూ వడ్లను అమ్ముకొని అధిక లాభం పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. సొసైటీలో రైతులకు కావాల్సిన బస్తాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో బస్వాపురం, కుర్ణవెల్లి రైతు సోదరులు, సొసైటీ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలి

## -సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు



**నర్సంపేట/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):**రైతులకి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు,కోరబోయిన కుమారస్వామిలు అన్నారు. బుధవారం నర్సంపేట లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేటలో 356 సర్వే నెంబర్లు గల భూములలో ఉన్న రైతులకి పట్టాలు పాస్ బుక్కులు ఇవ్వాలని, లింగగిరిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసె వాసులకి పట్టాలిచ్చి పక్క ఇండ్లు కట్టించాలని, నర్సంపేటలోని కాకతీయ నగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నర్సంపేట పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్ , ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ కూడా మీటర్ లు తీసుకోవాలి

# -మూడు నూతన 33/11 కెవి నూతన విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**నర్సంపేట/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):**ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరూ మీటర్ లు తీసుకొని, విద్యుత్ అధికారులకు సహకరించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.బుధవారంనర్సంపేట నియోజకవర్గం లోని గురిజాల,కొండాపూర్, నర్సంపేట పట్టణం ద్వరకపేటలలో మూడు నూతన 33/11 కెవి నూతన విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో 7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరూ కూడా మీటర్ లు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ముఖ్య ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అని పేర్కొన్నారు. గ్రామంలోకి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,విద్యుత్ శాఖ అధికారులు, ఎమ్మార్వో ,ఎంపిడిఓ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎండాకాలంలో అనారోగ్య సమస్యలు వ్యాపిస్తాయి

## - వైద్య, సిబ్బంది సలహా మేరకు జాగ్రత్తలు పాటించాలి

### - డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్



**వరంగల్/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పైడిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా రొటీన్ ఇమినైజేషన్ సెషన్ పర్యవేక్షించారు. అనంతరం ఇమినైజేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎండాకాలంలో వ్యాపించే సాధారణ అనారోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, చర్మవ్యాధులు వ్యాపిస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరూ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఆరోగ్య మందిరంలో ఓఆర్ఎస్ కార్నర్ నిర్మించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలతో వచ్చినా తగిన చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎండాకాలంలో ఏర్పడే సమస్యలపై ప్రజలకు, బాధితులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఆశా కార్యకర్త నుండి మొదలుకుని ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. తగిన ఫలితాలు వచ్చేలా కృషి చేసి, జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చడానికి ప్రయత్నం చేయాలన్నారు. వారి వెంట ఆరోగ్య కార్యకర్త యశోద, ఆశా కార్యకర్తలు తిరుపతమ్మ, యశోద, జ్యోతి, అనిత, ప్రభ, పద్మ, సుమలత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వీచిన వడగాలులు వర్ష బీభత్సం

**- నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి - నివేదిక తయారు చేయనున్న హార్టికల్చర్ అధికారి**



## ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం

**పర్వతగిరి/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త):** భారీగా వీచిన వడగాలుల వర్ష బీభత్సవానికి ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముఖ్యంగా అరటి, బొప్పాయి, మామిడి పంటలు భారీగా దెబ్బ తిన్నాయి. పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన నల్లపు వెంకట్రామనరసయ్య 2 ఎకరాల్లో సాగు చేస్తున్న బొప్పాయి పంట మొన్నటి రాత్రి గాలులకు నేలకొరిగింది. పంట తీవ్రస్థాయిలో నష్టపోవడంతో దిక్కుతోచని నిస్సహాయ స్థితిలో రైతు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ నష్టం తమను ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన పెరాల దేవేందర్ అనే రైతు అతనికి ఉన్న 2 ఎకరాల్లో సాగు చేస్తున్న అరటి పంట పూర్తిగా దెబ్బతింది. బలమైన గాలులకు అరటి చెట్లు విరిగిపడటంతో ఆయనకు భారీ నష్టం వాటిల్లింది. జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూ ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలానికి చెందిన మరో రైతు కరీమిల్ల సోమేశ్వర్ రావు 11 ఎకరాల్లో మామిడి తోట నష్టపోయింది.. నిన్నటి రాత్రి వీచిన పెనుగాలులకు మామిడి కాయలు అధిక సంఖ్యలో రాలిపోయాయి. దీనివల్ల ఆయనకు భారీగా నష్టం వాటిల్లింది. ఈ నష్టం తమ కుటుంబానికి తీరని భారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న డివిజనల్ హార్టికల్చర్ అధికారి తరుణ్ వెంటనే నష్టపోయిన పంట పొలాలను సందర్శించారు. ఆయన రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట నష్టంపై సమగ్ర నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నత అధికారులకు అందజేస్తామని తెలిపారు.



# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



పర్వతగిరి/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త): పట్టణ కేంద్రానికి చెందిన అనుమాండ్ల శివప్రసాద్ ఇటీవల మృతి చెందారు. బుధవారం అతని కుటుంబ సభ్యులకు అయ్యప్ప కుటీరం కమిటీ సభ్యులు ఒక క్వింటా బియ్యాన్ని అందించి, బాధిత కుటుంబానికి చేయూతనందించారు.ం

# మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ



పర్వతగిరి/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త): వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి నారాయణ రావు తల్లి తక్కలపల్లి సుభద్ర దేవి దశదిన కార్యక్రమం బుధవారం స్వగ్రామమైన ఏనుగల్లు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నివాళులు అర్పించారు. వారి వెంట ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దువ్వాసి వినయ్ తదితరులు పాల్గొన్నారు.ం

# రైతు రాజ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):** రైతు రాజ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో పిఎసిఎస్,కోలన్ పల్లి గ్రామంలోని పిఎసిఎస్, బురహాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సన్న వడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనాతి కాలంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి,డి ఆర్ డి ఏ పి డి కౌసల్య దేవి,తహసిల్దార్ ఏం శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,ఏపిఎం కిరణ్ కుమార్,రాయపర్తి పీఏసిఎస్ ఛైర్మెన్ కుందూరు రామచంద్ర రెడ్డి,కోలన్ పల్లి పిఎసిఎస్ ఛైర్మెన్ జక్కుల వెంకట్ రెడ్డి,టీపీసీసీ మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మచ్చ నీలయ్య,కుంట రమేష్,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ ఉస్మాన్,కుందూరు రామ్ రెడ్డి,నంగు నూరి అశోక్,ఎండీ నయిమ్,తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులకు పరుపాటి ఆశీర్వాదం



రాయపర్తి/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కందుకూరి సుభద్ర - జయశంకర్ ల కూతురు శిరీష - కిరణ్ వివాహం హైదరాబాద్ జగద్గిరిగుట్ట లోని అల్విన్ కాలనీ ఫంక్షన్ హాల్లో జరుగగా బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ఊకల్ గ్రామస్తులు పోలేపాక బిక్షపతి, పాము మనోహర్, కందుకూరి రవి, బొమ్మగాని ఉపేందర్ గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



రాయపర్తి/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):మండలంలోని గట్టికల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నాల రఘు తల్లి చిన్నల రాధమ్మ బుధవారం అనారోగ్యం తో మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,చిన్నాల లక్ష్మినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం బువ్వ తిన్న ఎమ్మెల్యే, కలెక్టర్



**రాయపర్తి/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కోలన్ పల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడైన చిట్యాల పెద్ద సోమయ్య రాజనర్సమ్మ దంపతుల ఇంట్లో బుధవారం ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్న బియ్యం బువ్వ ను తిన్నారు.లబ్ధిదారులను నాణ్యత ఎలా ఉంద ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ధనిక తేడాలు లేకుండా సన్నబియ్యాన్ని రేషన్ ద్వారా అందించి కడుపునిండా భోజనం చేసే అవకాశం కల్పించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అందుకు నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సన్న బియ్యాన్ని నిరుపేదలకు అందించి ఆరోగ్యవంతంగా జీవితాన్ని అందిస్తున్న ఆశయం చాలా గొప్పదని అన్నారు.పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టిందని తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లను ఇంటి యజమాని దంపతులకు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డి సి ఓ నీరజ, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, డియం సివిల్ సప్లై సంధ్యారాణి,తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బేతుపల్లి గ్రామంలో గాలి దుమారానికి నిరుపేద ఇల్లు ధ్వంసం



సత్తుపల్లి/ఏప్రిల్9(జర్నలిస్టు వార్త): మంగళవారం రాత్రి కురిసిన వర్షం, గాలి దుమ్ము లకి సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో సిదినబోయిన రామకృష్ణ ఇల్లు మొత్తం ధ్వంసమైంది. భారీ వర్షాలు, ఈదురు గాలులు కి ఇంటి పై రేకులు, చుట్టూ కట్టుకున్న పట్టాలు మొత్తం గాలికి ఎగిరిపోయాయి. రాత్రి మొత్తం ఆ కుటుంబం అలానే బిక్కు బిక్కు మంటూ గడిపారు. రెక్కాడితే గానీ డొక్కా అడని నిరుపేద కుటుంబం కావడం,పనులకి వెళ్తేనే కుటుంబం గడుస్తుందని తమని ప్రభుత్రమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు మా పరిస్థితిని గమనించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# కల్లెడ గ్రామంలో పోలీసుల కళాజాత



పర్వతగిరి/ఏప్రిల్ 9(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో బుధవారం రాత్రి పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో నేర నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కళాజాత బృందం వారిచేత గ్రామ గ్రామాన అనేక అవగాహణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలు నేరాలను నియంత్రించే దిశగా ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం, కల్లెడ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పై పోరాటం చేయ్యాలి

**సత్తుపల్లి/ఏప్రిల్9(జర్నలిస్ట్ వార్త):**ప్రజా సమస్యలు పై పోరాటం చేయ్యాలని జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,ఆచంట నాగస్వామీ అన్నారు.సంఘటన పర్వ్ సదస్యతా అభియాన్ సంస్థాగత అభియాన్ సందర్భంగా మండల కార్యశాల మండల అధ్యక్షులు. పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యులతో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గం కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,ఆచంట నాగస్వామీ నంబూరి రామలింగేశ్వ రావు మాట్లాడుతూ రాబోవు రోజులలో జరిగే ప్రతి ఎన్నికలలో పార్టీ తరఫున నిలబడే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుంది అనితెలిపారు.ప్రజలు బిజెపి పార్టీకి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే బిజెపిపార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కి ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉంది అని, ఇచ్చిన హామీ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని స్పష్టం చేశారు.10 ఏండ్లు బిఆర్ఎస్ నీ చూసారు, ఏడాదిన్నర కాంగ్రెస్ నీ చూసారు, ఈ ఒక్కసారు బీజేపీ కి అధికారం ఇద్దామన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ కార్యకర్తలైన పమ్మి నరసింహారావు, వందనపు భాస్కరరావు, సుబని, చక్కా మధుసూదన్ రావు లను ఘనంగా సన్మానించారు, ఈ సమావేశం లో మంద శివ యాదవ్, పడిగల మధు గారు,మెరుగు శేషగిరీ రావు,శాలి శివకృష్ణ, వందనపు భాస్కర రావు, పమ్మీ నరసింహారావు,విశ్వనాధుల వంశీ కృష్ణ, సుభాని, చక్క మధు సుధను రావు, బీజేపీ క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.సంఘటన పర్వ్ సదస్యతా అభియాన్ సంస్థాగత అభియాన్ సందర్భంగా మండల కార్యశాల మండల అధ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,ఆచంట నాగస్వామీ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ను సన్మానించటం జరిగింది, ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వ రావు మాట్లాడుతూ రాబోవు రోజులలో జరిగే ప్రతి ఎన్నికలలో పార్టీ తరపున నిలబడే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుంది అని, ప్రజలు బిజెపి పార్టీకి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారు అని, కావున ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే బిజెపి దే అధికారం అని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కి ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉంది అని, ఇచ్చిన హామీ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని, కావున 10 ఏండ్లు బిఆర్ఎస్ నీ చూసారు, ఏడాదిన్నర కాంగ్రెస్ నీ చూసారు, ఈ ఒక్కసారు బీజేపీ కి అధికారం ఇద్దామని చర్చించుకుంటున్నారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ కార్యకర్తలైన పమ్మి నరసింహారావు, వందనపు భాస్కరరావు, సుబని, చక్కా మధుసూదన్ రావు లను ఘనంగా సన్మానించారు, ఈ సమావేశం లో మంద శివ యాదవ్, పడిగల మధు మెరుగు శేషగిరీ రావు,శాలి శివకృష్ణ, వందనపు భాస్కర రావు, పమ్మీ నరసింహారావు,విశ్వనాధుల వంశీ కృష్ణ, సుభాని,తదితరులు పాల్గొన్నారు.





# మ్యాక్స్ వెల్ కు జరిమానా..



పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ డేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.

# ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ కానున్నాడా?




మహేంద్ర సింగ్ ధోని అన్ని పార్మట్ క్రికెట్ టోర్నీల నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడిక అతనికి మిగిలింది ఐపీఎల్ మాత్రమే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెన్నంటిగా, కుడిభుజంగా ఉంటూ వస్తున్న ఎంఎస్ ధోని ఎప్పుడు సడెన్ సర్‌ప్రైజ్ ఇస్తాడో తెలియని పరిస్థితి. రిటైర్మెంట్ ఆలోచన లేదన చెబుతున్నా ఆకశ్మిక నిర్ణయాలు అతనికి కొత్త కాదు.టీమ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఒక్కొక్క క్రికెట్ ఫార్మట్ నుంచి వైదొలగిన విధానం అందర్నీ ఆశ్చర్య పరుస్తూనే సాగింది. కెప్టెన్ గా మంచి కెరీర్ కొనసాగుతుండగానే 2014 డిసెంబర్ నెలలో టెస్ట్ ఫార్మట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తరువాత 2020 ఆగస్టు 15న వన్డే, టీ20 ఫార్మట్‌కు గుడ్ బై చెప్పి అందరికీ షాక్ ఇచ్చాడు. వన్డే, టీ20 ఫార్మట్‌కు వీడ్కోలు పలకడం మాత్రం నిజంగా అందరికీ షాక్ ఇచ్చింది. అప్పట్నించి చెన్నై ఐపీఎల్ టీమ్ తరపున ఆడుతూనే ఉన్నాడు. ఐదేళ్లుగా మరో నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికీ తనలో ఆదే సత్తా, కీపింగ్ సామర్ధ్యం ఉందని నిరూపిస్తూనే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మాత్రం ఐపీఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్సీ వదులుకున్నాడు. ఇప్పటికీ 43 ఏళ్ల వయస్సులో బ్యాటింగ్ పరంగా రాణించలేకున్నా కీపింగ్‌లో తనకెవరూ సాటిలేరని నిరూపిస్తున్నాడు. ఎంతకాలం ఇంకా కొనసాగుతాడంటే సీఎస్కే టీమ్ ఉన్నంతవరకూ అని చెప్పేవాళ్లున్నారు. సీఎస్కే యాజమాన్యం ధోనీని తప్పించే సాహసం చేయదనేది చాలా మంది నమ్మకం. ఐపీఎల్ టోర్నీలో అత్యంత పెద్ద వయస్సు కలిగిన ఆటగాడు ధోనీ మాత్రమే. అందుకే అందరి దృష్టి ఎప్పుడూ ధోనీపై ఉంటుంది.

అందరూ ఆతని రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్న తరుణంలో స్వయంగా ధోనీ స్పందించాడు. ఇప్పట్లో తన రిటైర్మెంట్ లేదని చెప్పేశాడు. తానిక ఐపీఎల్ ఆడాలా వద్దా అనేది నిర్ణయించుకునేందుకు మరో 10 నెలల సమయం ఉందని చెప్పాడు. జూలైతో 44వ ఏట అడుగుపెట్టనున్న తాను తన శరీరం ఎలా సహకరిస్తే అలా చేస్తానన్నాడు. అయితే ఎంత కూల్‌గా ఆడతాడో అతని నిర్ణయాలు కూడా అంతే కూల్‌గా ఉంటాయి. అందుకే ఐపీఎల్ రిటైర్మెంట్ ప్రకటన ఎప్పుడు ఉంటుందనేది అందరికీ ఆసక్తిగానే మారింది.

# నెం.3లో బ్యాటింగ్ తో నా కెరీర్ మలుపు తిరిగింది

## విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు




ఐపీఎల్‌లో ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంచి ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కోహ్లీ కూడా మంచి ఫామ్ లోనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విరాట్.. తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుచేసుకున్నాడు. అప్పుడు తాను ఎలాంటి ఒడుదొడుకులను ఎదుర్కొన్నాడు, గేమ్ ఛేంజిగ్ మూమెంట్స్ ఏంటి, ఇన్నేళ్లలో ఐపీఎల్ తనను ఓ మంచి ప్లేయర్ గా ఎలా తీర్చిదిద్దింది వంటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. ఇంకా శ్రేయస్ అయ్యర్ గురించి కూడా మాట్లాడాడు."ఐపీఎల్‌లో తొలిసారి ఆడినప్పుడు, పూర్తి ఆశ్చర్యానికి గురయ్యాను. అప్పటివరకు జహీర్ ఖాన్, యువరాజ్ సింగ్ తప్ప.. అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రావిడ్ లాంటి జాతీయ స్థాయి దిగ్గజ క్రికెటర్స్ ను ఎప్పుడూ కలవలేదు. దీంతో వారున్న డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లడం నాకు ఓ కలల ప్రపంచంలా అనిపించింది. అయితే ఆ ఉత్సాహంతో పాటు ఒత్తిడి కూడా వచ్చింది. అప్పుడు నా ఆట స్థాయి, వాళ్ల రేంజ్ లో లేదని నాకు తెలుసు. కాబట్టి నేనేంటో నిరూపించుకోవాలి. ఆ ఒత్తిడే తొలి సీజన్‌లో నాకు కాస్త ఇబ్బందిగా మారింది. ఇప్పటికీ ఆ అనుభవం మర్చిపోలేనిది" అని విరాట్ కోహ్లీ అన్నాడు.రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తన ప్రారంభ రోజులకు గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. బ్యాటింగ్ ఆర్డర్‌లో నిలకడ స్థానం దొరికాకే, తన కెరీర్ మలుపు తిరిగిందని వివరించాడు. "ఆర్సీబీ తరఫున మొదటి మూడేళ్లలో నాకు టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశాలు తక్కువగా వచ్చాయి. నన్ను లోయర్ ఆర్డర్ లో పంపేవారు. అందుకే,అప్పుడప్పుడు మంచి ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఆ సమయంలో ఐపీఎల్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాను. కానీ 2009 సీజన్ నాకు కాస్త మంచిగా అనిపించింది. ఆ సీజన్ లో పిచ్‌లు నా ఆటకు అనుకూలంగా ఉండేది. బంతి బ్యాట్‌పైకి బాగా వచ్చేది. అందుకే నేను మరింత స్వేచ్ఛగా షాట్లు ఆడాను. నా కెరీర్‌లో అది కచ్చితంగా ఓ ఆసక్తికరమైన దశ. 2010 నుంచి నేను మరింత స్థిరంగా ప్రదర్శన చేయడం ప్రారంభించాను. 2011 సీజన్ నాటికి నేను రెగ్యులర్‌గా నెం.3లో బ్యాటింగ్ చేయడం ప్రారంభించాను. అప్పుడే నా ఐపీఎల్ కెరీర్ మలుపు తిరిగింది. " అని కోహ్లీ వివరించాడు.రీసెంట్ గా ఓ మ్యాచులో తనకు సెంచరీ చేసే అవకాశం ఉన్న.. జట్టు కోసం 97 నాటౌట్ ప్రదర్శన చేశాడు శ్రేయస్ అయ్యర్. దీంతో అతడిపై ప్రశంసలు కురిశాయి. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, జట్టు కోసం ఆడటమే అసలైన నాయకుడి లక్ష్యమని అయ్యర్ ను ప్రశంసించారు. అదే సమయంలో.. కోహ్లీ మాత్రం అలా కాదని, వ్యక్తిగత ప్రదర్శన కోసం ఆడుతాడని విమర్శలొచ్చాయి. ఇప్పుడు దాని గురించే విరాట్ పరోక్షంగా మాట్లాడాడు. క్రికెట్ లో ఇగో పనికిరాదని అన్నాడు. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, మ్యాచ్ పరిస్థితుల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవడం తనకు ముఖ్యమని చెప్పాడు కోహ్లీ. ఎప్పుడు కూడా జట్టు కోసమే తాను ఆడినట్లు అన్నాడు. "ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లలో చూస్తే ఇది అర్థమవుతుంది. ఓ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ బాధ్యత తీసుకుని, ముందుండి ఆడాడు. ఇక్కడ ఈగో(అహం) గురించి మ్యాటర్ కాదు. ఆ సమయంలో నేను గేమ్‌లో రిథమ్‌లో ఉండి ఉంటే, నేను ముందడుగు వేసి బాధ్యత తీసుకుని మరింత ఆడేవాడిని. నిర్ణయాలు తీసుకునే వాడిని. ఎవరూ ఫ్లోలో ఉంటే వారు ముందుంటారు అంతే. అయితే ఇది మరో ఆటగాడిని అధిగమించాలని కాదు. అలా అని నా దగ్గర ప్రతిభ లేదని కూడా కాదు. మ్యాచ్ పరిస్థితిని అర్థం చేసుకుని ముందుకు వెళ్లడమే నాకు ముఖ్యం. అదే నేను ఎప్పుడూ గర్వంగా భావిస్తాను." అని విరాట్ చెప్పుకొచ్చాడు.



# గుజరాత్ జైత్రయాత్ర.. రాజస్తాన్‌పై గెలుపు

%ఐపీఎల్ )లో గుజరాత్ టీమ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. గత రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరుమీదున్న రాజస్తాన్ ఈ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. భారీ స్కోరు ఛేదనలో తడబడింది. 58 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గుజరాత్‌లోని నరేంద్ర మోదీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ 82 పరుగులు చేశాడు.

గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 2 పరుగులకే అవుటైనా మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (53 బంతుల్లో 3 సిక్స్‌లు, 8 ఫోర్లతో 82) మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. సిక్స్‌లు, ఫోర్లతో హోరెత్తించాడు. సెంచరీ చేస్తాడనుకునే సమయంలో తుషార్ దేశ్‌పాండే బౌలింగ్‌లో అవుటై వెనుదిరిగాడు. గుజరాత్ భారీ స్కోరులో కీలక పాత్ర పోషించాడు. టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, తీక్షణ రెండేసి వికెట్లు తీశారు. సందీప్ శర్మ ఒక వికెట్ తీశాడు

218 పరుగుల భారీ లక్ష్యంతో దిగిన రాజస్తాన్‌కు ఆరంభంలో ఎదురు దెబ్బ తగిలింది. 12 పరుగులకే యశస్వి జైస్వాల్, జాస్ బట్లర్ వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో సంజూ శాంసన్ (41), రియాన్ పరాగ్ (26) ఆదుకున్నారు. కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. పరాగ్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన హెట్‌మెయర్ (52) అర్ధశతకం సాధించాడు. అయితే అతడికి ఇతర బ్యాటర్ల నుంచి సహకారం కొరవడింది. దీంతో రాజస్తాన్ 19.2 ఓవరలో 159 పరుగులకు ఆలౌటైంది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ మూడు వికెట్లు తీశాడు. రషీద్ ఖాన్, సాయి కిషోర్ రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. సిరాజ్, అర్షద్ ఖాన్, ఖెజ్రోలియా ఒక్కో వికెట్ తీశారు.



# ఎన్‌టీఆర్-నీల్ మూవీ బిగ్ అప్‌డేట్ వచ్చేసింది!






యంగ్ టైగర్ ఎన్‌టీఆర్, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఓ భారీ ప్రాజెక్ట్ నుంచి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా, ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, ఎన్‌టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# 'కన్నప్ప' మూవీ రిలీజ్ డేట్ పోస్టర్ ను ఆవిష్కరించిన యూపీ సీఎం



మంచు విష్ణు హీరోగా ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కన్నప్ప' సినిమా కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ మూవీ రిలీజ్ డేట్ పోస్టర్ ను ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ని సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు, మంచు విష్ణు, ఈ చిత్రానికి కొరియోగ్రఫీ అందించిన ప్రభుదేవా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన 'కన్నప్ప' కొత్త విడుదల తేదీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం సీఎం యోగి మూవీ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఏప్రిల్ 25న విడుదల కావాల్సిన ఈ సినిమాను వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాని కారణంగా వాయిదా వేశారు. తాజాగా ఈ చిత్రం కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఇక ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. 'కన్నప్ప'లో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ నాయికగా నటిస్తోంది. మంచు మోహన్ బాబుతో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, శరత్ కుమార్, బ్రహ్మానందం తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# నా కూతురు కూడా నాలాగే పెరగాలి: ఉపాసన

రామ్ చరణ్ అర్ధాంగి ఉపాసన కొణిదెల ఒకవైపు గృహిణిగా, మరోవైపు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) వైస్ చైర్‌పర్సన్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో కుటుంబానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు."మా అమ్మ నాకు బెస్ట్ ఫ్రెండ్" అని ఆమె అన్నారు. తాను తన గ్రాండ్ పేరెంట్స్ వద్ద పెరిగానని, వారి చేతుల్లో పెరగడం ఒక అందమైన అనుభవం అని అన్నారు. కానీ ఈ రోజుల్లో ఉమ్మడి కుటుంబాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మాత్రం అత్తమామలతో కలిసి ఉండటమే ఇష్టమని తెలిపారు. తన కుమార్తె కూడా తనలాగే నానమ్మ, తాతయ్యల దగ్గర పెరగాలని కోరుకుంటున్నానని అన్నారు.అప్పుడే తన కుమార్తె వారి వద్ద నుంచి కూడా ఎంతో కొంత నేర్చుకుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన అత్త, మామయ్యలు తనను జాగ్రత్తగా చూసుకుంటున్నారని తెలిపారు. తాను ఇంట్లో లేని సమయంలో తన కుమార్తె మంచి వ్యక్తుల చేతుల్లో ఉందనే ధీమా ఉంటుందని చెప్పారు. తన తల్లిదండ్రులు కూడా మనవరాలి పట్ల అంతే ప్రేమను చూపిస్తారని అన్నారు. తమ కుటుంబ సభ్యులు అందరూ క్లీంకార ఎదుగుదలలో భాగమవుతున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఏప్రిల్ 18న విడుదల



నందమూరి కళ్యాణ్ రామ్ నటిస్తున్న 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. సెన్సార్ సహా అన్ని లాంఛనాలతో ఈ చిత్రం పూర్తయింది. సెన్సార్ బోర్డ్ సినిమాకి 'యు/ఎ' సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా 2 గంట ల 24 నిమిషాల రన్ టైమ్‌తో యాక్షన్, ఎమోషన్, థ్రిల్స్‌ను సమపాళ్లలో మిళితం చేస్తుంది. యాక్షన్ సన్నివేశాలు, మనసుని కదిలించే మదర్ అండ్ సన్ డ్రామా.. ప్రతి క్షణం గ్రిప్పిం గ్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. కళ్యాణ్ రామ్ బాధ్యతాయుతమైన కొడుకు పాత్ర, తల్లిగా విజయశాంతి అద్భుతమైన నటన సినిమాపై అంచనాలను పెంచేస్తాయి. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి సినిమాని అద్భుతంగా తీర్చిదిద్దారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సినిమాని అత్యున్నతంగా నిర్మించారు.

# కీరి రుక్మిణి ఛాన్స్ కొట్టేసింది



మహానటిగా సినీ ప్రియుల మన్ననలను పొందిన కీర్తి సురేష్ నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వచ్చింది. ఎలాంటి ఛాలెంజింగ్ రోల్ అయినా కూడా తన దాకా వస్తే పాత్రలో పరకాయ ప్రవేశం చేసి అదరగొట్టేస్తుంది అమ్మడు. ఐతే పెళ్లి తర్వాత ఎవరికైనా అవకాశాలు కాస్త సన్నగిల్లుతాయన్న పరిస్థితి ఉంటుంది. ఐతే కీర్తి సురేష్ విషయంలో కూడా అలాంటిది ఉంటుందని అనుకున్నారు. కానీ ఆమెకు వస్తున్న ఆఫర్లు చూస్తే అది నిజం కాదన్నదని అర్ధమవుతుంది. ముఖ్యంగా పెళ్లైన కీర్తి సురేష్ ఒక ఆరు నెలలుగా ఎలాంటి కొత్త సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆ టైం లో కీర్తి పని అయిపోయిందని అనుకున్నారు అందరు. కానీ వరుసగా ఆమె సైన్ చేసిన సినిమాల గురించి బయటకు వస్తున్న న్యూస్ లు చూసి అందరు షాక్ అవుతున్నారు. కీర్తి సురేష్ తెలుగులో రెండు భారీ సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది. కీర్తి ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి జత కడుతున్నట్టు టాక్. విజయ్ దేవరకొండతో రవికిరణ్ కోలా డైరెక్షన్ లో వస్తున్న సినిమాలో కీర్తి లక్కీ ఆఫర్ అందుకుంది. ఈ సినిమాలో ముందు సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ ని తీసుకోవాలని అనుకున్నారట. ఆ సినిమా కన్నడలో హిట్టైనా తెలుగులో ఆమెకు సూపర్ ఫ్యాన్స్ ఏర్పడ్డారు. ఈ క్రమంలో రుక్మిణికి రౌడీ హీరో సినిమాఛాన్స్ వస్తుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు రుక్మిణి కాదు ఆ అవకాశం కీర్తి సురేష్ కే ఇచ్చారని తెలుస్తుంది. ఇదే కాదు కీర్తి సురేష్ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ వచ్చింది. బలగం సినిమా చేసిన వేణు యెల్దండి నెక్స్ట్ చేయబోతున్న ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ ఆఫర్ పట్టేసిందట. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమాలతో అమ్మడు అదరగొట్టబోతుందని టాక్. ఇవే కాదు స్టార్ లీగ్ లో తాను ఉన్నానని అనేలా అమ్మడు ప్రూవ్ చేసుకుంటుంది. తమిళ్ లో మొన్నటిదాకా సినిమాలు చేసిన కీర్తి సురేష్ తెలుగులో చివరగా భోళా శంకర్ సినిమా చేసింది. దసరాలో వెన్నెల పాత్రలో ఇంప్రెస్ చేసిన కీర్తి భోళా శంకర్ తో నిరాశపరచింది. ఇక ఆ తర్వాత నెక్స్ట్ సినిమాలతో మరోసారి ఆకట్టుకోబోతుంది.

# డీజే సిద్దుతో అట్లుంటది..!



ల సిద్దు జొన్నలగడ్డ ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అవుతోంది. దాదాపు దశాబ్ద కాలం స్ట్రగుల్స్ చూసిన సిద్దుకు ఫైనల్‌గా 'డీజే టిల్లు' సినిమాతో హిట్ పడింది. యూత్‌లో ఒక్కసారిగా టిల్లు గాడు అంటూ క్రేజ్ సొంతం చేసుకున్నాడు. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో వెంటనే టిల్లు స్క్వేర్ సినిమా వచ్చింది. ఆ సినిమా కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా నిర్మాత నాగ వంశీకి భారీ లాభాలు దక్కాయి. ప్రస్తుతం టిల్లు క్యూబ్ సినిమా కు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో సిద్దు నటించిన జాక్ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. 'జాక్' సినిమా ప్రమోషన్ సమయంలో సిద్దు జొన్నలగడ్డ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. కెరీర్‌లో సక్సెస్ లేని సమయంలో చాలా మంది అవమానించారు అంటూ సిద్దు చెప్పుకొచ్చాడు. డీజే టిల్లు సినిమా షూటింగ్ సమయంలోనూ తాను కొన్ని సంఘటనలను ఎదుర్కొన్నట్లుగా చెప్పుకొచ్చాడు. డీజే టిల్లు సినిమాకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించాడు. ఆ సినిమాకి స్క్రిప్ట్, డైలాగ్స్‌ను సైతం సిద్దు అందించాడు. కీలక విషయాల్లో సిద్దు ఇన్వాల్వ్‌మెంట్ కీలకంగా ఉంటుంది. డీజే టిల్లు సినిమా విజయంలో ఎక్కువ శాతం క్రెడిట్ కచ్చితంగా సిద్దు జొన్నలగడ్డకు దక్కుతుంది అంటూ మేకర్స్ చెబుతూ ఉంటారు. ఆన్ లొకేషన్ డైలాగ్స్ ఇస్తూ వచ్చేవాడట. తాజాగా సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ... డీజే టిల్లు షూటింగ్ సమయంలో నేను దర్శకుడు విమల్ పక్కన కూర్చుని గట్టిగా నవ్వుకుంటూ ఉన్నాం. అది చూసిన మేనేజర్ నిర్మాత నాగవంశీ కి ఫోన్ చేసి వీళ్లు షూటింగ్ మానేసి పక్కకు వెళ్లి నవ్వుకుంటున్నారు అని చెప్పాడట. నిర్మాతకు మేనేజర్ కంప్లైంట్ గురించి సిద్దు ఫన్నీగా చెప్పాడు. ఆ సమయంలో తాము ఏదో విషయం గురించి మాట్లాడుకోవడం లేదని, సినిమాలోని కీలక సన్నివేశంలో వచ్చే డైలాగ్‌ను అప్పటికప్పుడు రాస్తూ నవ్వుకున్నామని చెప్పుకొచ్చాడు. సినిమాలో నువ్వెళ్ల వాటర్ మిలాన్ ఆర్డర్ పెట్టుకుని చిల్ అవ్వు, ఈ శవాలను పాతి పెట్టడం నాకు అలవాటే అంటాడు హీరో. ఆ డైలాగ్‌ను దర్శకుడు విమల్‌కి చెప్పిన సమయంలో అతడు ఎక్కువగా నవ్వాడు. అది చూసి మేనేజర్ తప్పుగా అర్థం చేసుకుని మేము షూటింగ్ మానేసుకుని జోకులు వేసుకుంటున్నామని అనుకున్నాడని సిద్దు చెప్పుకొచ్చాడు. సిద్దుకు అప్పట్లో అంతగా క్రేజ్ లేదు కనుక ఏం చేసినా మేనేజర్ నుంచి అందరూ ఆయన్ను కాస్త చిన్న చూపు చూసేవారు అని దీన్ని బట్టి చెప్పకనే చెప్పాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో సిద్దు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. సమయస్ఫూర్తితో సిద్దు చేసే వ్యాఖ్యలు, ఆయన అప్పటికప్పుడు రాసే డైలాగ్స్ బాగుంటాయని ఆయనతో వర్క్ చేసేవారు అంటూ ఉంటారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందిన జాక్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మరి అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుందా అనేది చూడాలి.

# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలినవన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.